వాస్తవం
ఉన్నది ఉన్నట్లుగా
2025-09-24
https://www.vasthavam.com/

## మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో

# బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు



వాస్తవం : రామగిరి

విద్యార్థులు సెల్ఫోన్లు విడనాడి ఆటలను ఆడాలని మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్,మై భారత్ పెద్దపల్లి జిల్లా రామగరి ఫ్రెండ్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు జరిగాయి. రెండు రోజుల పాటు జరిగే పోటీలను ప్రిన్స్ పాల్ ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలపై నిధులు హెచ్చిస్తుందని,ఇంజనీరింగ్ విద్యార్థులు ఏదైనా నవకల్పన చేస్తే డబ్బులు ఇవ్వడానికి సిద్దంగా ఉందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ కు దూరంగా ఉండి శారీరకంగా,మానసికంగా ధృడంగా ఉండేందుకు ఏదో ఒక క్రీడను అలవర్చుకోవాలన్నారు. కళాశాలలోను అన్ని రకాల క్రీడా వసతులను కల్పించామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలురకు వాలీబాల్, కబడ్డీ,షటిల్ బాడ్మింటన్, చెస్,400 మీటర్ల రన్నింగ్,షాట్పుట్ బాలికలకు షటిల్ బాడ్మింటన్,చెస్ పోటీలు నిర్వహించారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను ప్రిన్స్ పాల్,వైస్ ప్రిన్స్ పాల్ ఎం ఉదయ్ కుమార్ పేరు పేరున పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మై భారత్ పెద్దపల్లి ఇంచార్జి మహేశ్,ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి,సునీల్ కుమార్,క్రీడాకారులు పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

# మంథని జేఎన్టీయూలో ఫ్రెండ్స్ యూత్ బ్లాక్ స్థాయి పోటీలు

నవతెలంగాణ-రామగిరి

విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండి, ఆటలపై దృష్టి పెట్టాలని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణు వర్ధన్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, మై భారత్ పెద్దపల్లి జిల్లా రామగిరి ఫ్రెండ్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు జరిగాయి. రెండు రోజుల పాటు జరిగే పోటీలను ప్రిన్సిపాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మై భారత్ పెద్దపల్లి ఇన్‌చార్జి మహేశ్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

అక్షర వేదం
RNI NO : TEL TEL2023/46567
తెలంగాణ ప్రజల... గుండె చప్పుడు
తెలుగు దిన పత్రిక
www.aksharavedam.com
24 Sep 2025 - Page 4

# మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు





అక్షర వేదం:సెప్టెంబర్ 23,రామగిరి.

విద్యార్థులు సెల్ఫోన్లు విడనాడి ఆటలను ఆడాలని మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్,మై భారత్ పెద్దపల్లి జిల్లా రామగరి ఫ్రెండ్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బ్లాక్ స్థాయి క్రీడాపోటీలు జరిగాయి. రెండు రోజుల పాటు జరిగే పోటీలను ప్రిన్స్ పాల్ ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలపై నిధులు హెచ్చిస్తుందని,ఇంజనీరింగ్ విద్యార్థులు ఏదైనా నవకల్పన చేస్తే డబ్బులు ఇవ్వడానికి సిద్దంగా ఉందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ కు దూరంగా ఉండి శారీరకంగా,మానసికంగా ధృడంగా ఉండేందుకు ఏదో ఒక క్రీడను అలవర్చుకోవాలన్నారు. కళాశాలలోను అన్ని రకాల క్రీడా వసతులను కల్పించామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలురకు వాలీబాల్, కబడ్డీ,షటిల్ బాడ్మింటన్,చెస్,400 మీటర్ల రన్నింగ్, షాట్పుట్ బాలికలకు షటిల్ బాడ్మింటన్,చెస్ పోటీలు నిర్వహించారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను ప్రిన్స్ పాల్,వైస్ ప్రిన్స్ పాల్ ఎం ఉదయ్ కుమార్ పేరు పేరున పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మై భారత్ పెద్దపల్లి ఇంచార్జి మహేశ్,ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్,క్రీడాకారులు పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

# బ్లాక్‌స్థాయి క్రీడాపోటీలు

**కమాన్‌పూర్(సెంటినరీకాలనీ), న్యూస్‌టుడే:** భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్, మై భారత్, రామగిరి ఫ్రెండ్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామగిరి మండలం పన్నూరులోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం బ్లాక్‌స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగే పోటీలను ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ ప్రారంభించారు. బాలురకు వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, 400 మీటర్ల పరుగు పందెం, షాటపుట్, బాలికలకు షటిల్ బ్యాడ్మింటన్, చెస్ పోటీలను నిర్వహించారు. మై భారత్ జిల్లా ఇన్‌ఛార్జి మహేశ్, ఫిజికల్ డైరెక్టర్లు కృష్ణారెడ్డి, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

Date : 24/09/2025 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo : 03

సాక్షి

# విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి

రామగిరి(మంథని): విద్యార్థులు క్రీడలపై దృష్టి సారిస్తే సెల్‌ఫోన్ అడిక్షన్‌కు దూరమవుతారని మంథని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ అన్నారు. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, మై భారత్ పెద్దపల్లి జిల్లా, రామగిరి ఫ్రెండ్స్ యూత్ వేల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన బ్లాక్‌స్థాయి క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. మానసిక ఒత్తిడి జయించాలన్నా, మానసిక ఉల్లాసం కలగాలన్నా క్రీడలు ముఖ్యమన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్‌కుమార్, మై భారత్ జిల్లా ఇన్‌చార్జి మహేశ్, ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్

24/09/2025 | Peddapalli District | Page : 7
Source : https://epaper.sakshi.com/

www.manatelangana.news
మన తెలంగాణ

# సెల్‌ఫోన్లు వీడండి



# ఆటలు ఆడండి

**మన తెలంగాణ/రామగిరి :** విద్యార్థులు సెల్‌ఫోన్లు విడనాడి ఆటలను ఆడాలని మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్స్‌పాల్ బి విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, మై భారత్ పెద్దపల్లి జిల్లా రామగిరి ఫ్రెండ్స్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. రెండు రోజుల పాటు జరిగే పోటీలను ప్రిన్స్‌పాల్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలపై నిధులు హెచ్చిస్తుందని, ఇంజనీరింగ్ విద్యార్థులు ఏదైనా నవకల్పన చేస్తే డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండి శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉండేందుకు ఏదో ఒక క్రీడను అలవర్చుకోవాలన్నారు. కళాశాలలోను అన్ని రకాల క్రీడా వసతులను కల్పించామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలురకు వాలీబాల్, కబడ్డీ, షటిల్ బాడ్మింటన్, చెస్, 400 మీటర్ల రన్నింగ్, షాట్‌పుట్ బాలికలకు షటిల్ బాడ్మింటన్, చెస్ పోటీలు నిర్వహించారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను ప్రిన్స్‌పాల్, వైస్ ప్రిన్స్‌పాల్ ఎం ఉదయ్‌కుమార్ పేరు పేరున పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మై భారత్ పెద్దపల్లి ఇంచార్జి మహేశ్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు

ABN ఆంధ్రజ్యోతి

# బ్లాక్‌స్థాయి పోటీల ముగింపు

రామగిరి, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మేళా యువ భారత్, రామగిరి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలు బుధవారం ముగిసాయి. గెలుపొందిన క్రీడాకారులకు కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ బహుమతులను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, పెద్దపల్లి ఇన్‌చార్జి మహేష్‌కుమార్, కళాశాల పరిపాలన అధికారి సుమన్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి, సునీల్, విజయ్‌పాల్, పాల్గొన్నారు.

25/09/2025 | Peddapally District | Page : 4
Source : https://epaper.andhrajyothy.com

www.suryaa.com

25 Sep 2025 - Page 13



# క్రీడాకారులకు బహుమతులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

గత రెండు రోజులుగా మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మేరా యువ భారత్, రామగిరి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు మండలాల బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. గెలుపొందిన క్రీడాకారులకు కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణు వర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, 400 మీటర్ల రన్నింగ్, షాట్ ఫుట్ పోటీల్లో మంథని జేఎన్టీయూ కళాశాల విద్యార్థులు అన్ని విభాగాల్లోనూ ఆధిపత్యం చెలాయించి బహుమ ంతులు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, మై భారత్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి మహేష్ కుమార్, పరిపాలనా ాధికారి సుమన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ విజయ్ పాల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ

# జేఎన్‌టీయూలో ముగిసిన బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు

రామగిరి, సెప్టెంబర్ 24 : స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న బ్లాక్‌స్థాయి క్రీడా పోటీలు బుధవారంతో ముగిశాయి. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మేరా యువ భారత్, రామగిరి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు మండలాల క్రీడాపోటీల్లో గెలుపొందిన విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ హాజరై బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్‌కుమార్, మై భారత్ జిల్లా ఇన్‌చార్జి మహేశ్‌కుమార్, పరిపాలనాధికారి సుమన్ రెడ్డి, పీడీలు కృష్ణారెడ్డి, సునీల్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ విజయ్‌పాల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

స్థానిక జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా రెడ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రక్తదానం చేసి, విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, రక్తదానం చేయడంతో మరొకరి ప్రాణం నిలబడుతుందన్నారు. అనంతరం 102 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. వారికి రెడ్ క్రాస్ సొసైటీ సర్టిఫికెట్లను అందజేసింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్‌కుమార్, సొసైటీ జిల్లా చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, డిస్పెన్సరీ ఇన్‌ఛార్జి రమేశ్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.